# మాస్ కాపీయింగ్‌పై సీసీలతో నిఘా పెట్టాలి

## కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్‌లోని పిడిబిటి కళాశాలలో శుక్రవారం ఇంటర్ పరీక్షల నిర్వహణను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఇంటర్ పరీక్షలను 130 కేంద్రాలలో ఈనెల 24వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 34,615 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రాల హాల్స్‌లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేయడం జరిగిందని, ఎక్కడైనా మాస్ కాపీయింగ్ జరిగితే సంబంధిత ఇన్విజిలేటర్ పై చర్యలు తీసుకుంటామని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు పర్యవేక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్‌లను ఎట్టిపరిస్థితులలోనూ అనుమతించవద్దన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్ల ను ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష ముగిసేవరకు ఆయా షాపులను మూసివుంచాలన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, పారిశుద్యం ఏర్పాట్లను ప్రతిరోజు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కళాశాలలోని సిసి కెమెరాల పర్యవేక్షణ విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్ఐఓ పి. యోహాను, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, ప్రభృతులు పాల్గొన్నారు.


**ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**
మీ నమ్మకమైన ఖాతా
(ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)
జోనల్ కార్యాలయం: రూపా సఫైర్, 21 వ అంతస్తు, సెక్టార్ 18, సన్నాద రైల్వేస్టేషన్ ఎదురుగా, వాషి, నవీ ముంబయి (ఎంహెచ్) - 400705
నమోదిత కార్యాలయం: ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఎయిర్‌పోర్టు రోడ్డు), సేహమల్‌పూర్, కాజి సరాయి, హర్హ్వా, వారణాసి, యుపి-221 105

**స్వాధీనత ప్రకటన స్థిరాస్తి కొరకు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుకొనే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ అధీకృత అధికారి ఈ దిగువ తెల్పిన విధంగా ఒక్కొక్క ఖాతాల ఎదురుగా సూచించిన తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపల మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా వారిని కోరినారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా ఉన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనని / ఆమె సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ దిగువ వివరించిన ఆస్తుల యొక్క స్వాధీనతను ఈ దిగువ సంతకందారు చేపట్టినారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో ఎవ్వరూ ఏవిధంగానూ వ్యవహరించరాదు ఒక వేళ వ్యవహరిస్తే ఈ దిగువ తెల్పిన విధంగా ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తాలు మరియు ఆపై వడ్డీ కొరకు **ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
హామీ గల ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8)యొక్క నిబంధనలను ఈ దిగువ వివరించిన రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

| క్ర సం | బ్రాంచ్ పేరు | ఖాతా సం. | రుణగ్రహీత / హామీదారు పేరు (ఆస్తి యొక్క స్వంతదారు) | డిమాండ్ నోటీస్ తేది | భౌతిక స్వాధీనత తేది | డిమాండ్ నోటీస్ యొక్క తేదీ నాటికి చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 154214000 0006829 | శ్రీమతి గంట్ల వరలక్ష్మి (రుణగ్రహీత) శ్రీ గంట్ల గంగబాబు (సహ-రుణగ్రహీత )మరియు శ్రీమతి గంట్ల అమ్మాజి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) | 28/11/2025 | 05/03/2026 | రూ. 2,47,524.03/- |
| ఆస్తి/ల వివరణ (కలిగి ఉన్న ఆస్తి యావత్తు): తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం ఉప జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న వార్డ్ నెం. 13, సర్వే నెం. 162/6లోని డి.నెం. 13-99 యొక్క తూర్పు వైపున ఉన్న మొత్తం 439 చదరపు గజాల స్థలంలో దక్షిణం వైపున ఉన్న 169 1/2 చదరపు గజాల స్థలం లోని ఆస్తి యావత్తు. తూర్పు: 21.7 అడుగుల రాజవీధి, పడమర: 21.5 అడుగుల ఇల్ల, యాదల చంద్రరావుకు చెందిన స్థలం, ఉత్తరం: 70.6 అడుగుల అమలుదారుకు చెందిన మిగిలిన స్థలం, దక్షిణం: 71.3 అడుగులు కర్రి సూర్యనారాయణకు చెందిన కొంతవరకు గోడ, హక్కుదారునికి చెందిన గోడ కొంతవరకు. | | | | | |
| 2 | హైదరాబాద్ | 154214000 0006461 | శ్రీ గొర్ల ఈశ్వర రావు తండ్రి గొర్ల తాతారావు (రుణగ్రహీత) మరియు గొర్ల తాతారావు తండ్రి గొర్ల అబ్బాయి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) | 30/12/2025 | 05/03/2026 | రూ. 2,93,134.12/- |
| ఆస్తి/ల వివరణ (కలిగి ఉన్న ఆస్తి యావత్తు): ప్లాట్ నంబర్ 43 యొక్క దక్షిణం వైపున ఉన్న ఖాళీ స్థలం, ఎ.2.31 సెంట్లు ఎల్.పి.నం.53/85 క్రింద మాధవపట్నం గ్రామ పంచాయతీ ఆమోదించిన విభజించబడిన ఇంటి స్థలం ఆర్.ఎ.ఎస్.నంబర్ 78/2, కొత్త డోర్ నంబర్ 3-378లో త్రిభుజాకార ఆకారంలో ఉంది, మాధవపట్నం గ్రామం & గ్రామ పంచాయతీ, సామర్లకోట మండలం, సర్పారం ఎస్ఆర్ఓ, తూర్పు గోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్) 534002 వద్ద గల ఖాళీ స్థలం యావత్తు. ఏరియా విస్తీర్ణం 148.23 చదరపు గజాలు. తూర్పు: 28.8 అడుగులు: 10 అడుగుల వెడల్పు రోడ్డు పడమర: 28.8 అడుగులు: ప్లాట్ నెం. 20లో ఉన్న స్థలం, ఉత్తరం: 46 అడుగులు: ప్లాట్ నెం. 44లో ఉన్న స్థలం, దక్షిణం: 46 అడుగులు: ఈ ప్లాట్‌కు చెందిన మిగిలిన స్థలం. | | | | | |
| 3 | హైదరాబాద్ | 154214000 0006710 | శ్రీమతి ముప్పిడి లోవలక్ష్మి భర్త ముప్పిడి చిన వీరబ్బాయి రెడ్డి (రుణగ్రహీత) మరియు శ్రీ ముప్పిడి చిన వీరబ్బాయి రెడ్డి తండ్రి ముప్పిడి వెంకటరెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) | 30/12/2025 | 05/03/2026 | రూ. 3,60,298.55/- |
| ఆస్తి/ల వివరణ (కలిగి ఉన్న ఆస్తి యావత్తు): తూర్పు గోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్), పిఠాపురం ఎస్ఆర్ఓ మరియు మండలం, నరసింగపురం గ్రామ పంచాయతీ, అగ్రహారం గ్రామంలో ఉన్న డోర్ నంబర్ 2-20, అసెస్‌మెంట్ నంబర్ 148, సర్వే నంబర్ 64 లో మంగళూరు టైల్డ్ ఇంటి పశ్చిమ భాగంలో ఉన్న ఆస్తి యావత్తు. విస్తీర్ణం 177.65 చదరపు గజాలు లేదా 148.53 చదరపు మీటర్లు. 1వ ఐటం:- మంగళూరు టైల్డ్ ఇంటిని కలిగి ఉన్న 109.62 చదరపు గజాల స్థలం. సరిహద్దులు:- తూర్పు: 39 అడుగులు:ముప్పిడి చిన్న కొండారెడ్డి, వీరబ్బాయి రెడ్డికి చెందిన ఈ ఇంటిలోని వాట, పడమర: 39 అడుగులు: ముప్పిడి గంగిరెడ్డికి చెందిన ఇల్లు, ఉత్తరం: 25.3 అడుగులు: ఐటం నం 2 & ముప్పిడి చిన కొండారెడ్డి ఇల్లు. దక్షిణం:25.3 అడుగులు: ముప్పిడి వీరబ్బాయి రెడ్డి మరియు ఇతరులకు చెందిన స్థలం, 2వ ఐటం:- 68.03 చదరపు గజాల స్థలం, సరిహద్దులు:- తూర్పు: 31 అడుగులు: ముప్పిడి చిన్న కొండ రెడ్డికి చెందిన ఇల్లు, పడమర: 31 అడుగులు: ముప్పిడి గంగిరెడ్డికి చెందిన ఇల్లు, ఉత్తరం: 20 అడుగులు: రోడ్డు, దక్షిణం: 19.5 అడుగులు ఐటం నం.1 | | | | | |

తేది: 07/03/2026
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్**
గ్రౌండ్ మరియు 1వ అంతస్తు, ఆల్ఫా సెంటర్, నెం. 216, డబుల్ రోడ్డు, 2వ స్టేజ్, ఇందిరానగర్, బెంగళూరు-560002

**ఇ-బహిరంగ వేలం సహిత అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) మరియు రూల్ 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకపు కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు, తనఖాదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఈ క్రింది తెల్పిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకుని రుణగ్రహీత/ తనఖాదారులు/ గ్యారంటార్లు **1) శ్రీమతి మొహమ్మద్ షబీనా (రుణగ్రహీత మరియు తనఖాదారు), (2) శ్రీ మొహమ్మద్ ఆసిఫ్ బాషా (సహ-రుణగ్రహీత),** (ఇకమీదట సమిష్టిగా "రుణగ్రహీతలు" గా రిఫర్ చేయబడును) నుండి తుది చెల్లింపు / పరిష్కారమయ్యేవంత వరకు డిఫాల్ట్ / అపరాధ వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైన వాటితో పాటు ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీతో **రూ. 45,24,541/-** (నలభై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఐదువందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) - (SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద తేది **28 ఏప్రిల్, 2025న** జారీ చేసిన డిమాండ్ నోటీస్ యొక్క తేదీ నాటికి బకాయి మొత్తం, కాగా ప్రస్తుతం **9 ఫిబ్రవరి, 2026** నాటికి రావలసిన బకాయి మొత్తం **రూ.49,37,839/-** (నలభై తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల ఎనిమిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)లు వసూలు చేసుకొనుట కు ఈ క్రింది తెల్పిన ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అలా'** ప్రాతిపదికన రికోర్స్ పద్ధతి కాకుండా తేది **24 మార్చి, 2026**న విక్రయించబడును. ఆస్తుల వివరణ, రిజర్వు ధర (ఆర్‌పి), బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) మరియు అమ్మకపు వివరాలు ఈ దిగువ విధంగా ఉన్నవి.

**షెడ్యూల్-I స్థిర సెక్యూర్డ్ ఆస్తి వివరణ:**

ఆస్తి వివరణ: ఎన్‌టిఆర్ రెవెన్యూ జిల్లా, వియవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ జిల్లా పరిధిలో, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, భవానిపురం, క్రోంబ్‌వే రోడ్డు వద్ద గల ఆర్.ఎస్.నం.34/1 యొక్క 4013 చ.గజాల విస్తీర్ణం. సరిహద్దులు: ఉత్తరం: అబ్దుల్ రహమాన్ ఆస్తి, దక్షిణం:కొంతమేర విస్తీర్ణం గల మునిసిపల్ రోడ్డు మరియు కొంతమేర ఇతరుల విస్తీర్ణం, తూర్పు: మొహమ్మద్ ఇస్మాయిల్ ఆస్తి, పడమర: 100 అడుగుల వెడల్పు క్రోంబ్ వే రోడ్డు, పై సరిహద్దులలో 4013 చ.గజాలు లేదా 3355.38 చ.మీటర్ల ఈ అవిభాజ్య ఉమ్మడి వాటా 35 చ.గజాలు లేదా 29.26 చ.మీటర్ల స్థలం.
ఫ్లాట్ యొక్క వివరణ: రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నం.4, 2బిహెచ్‌కె,4వ అంతస్తు, 1082 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి, 315 చ.అ.ల కామన్ ఏరియా, "భవాని టవర్స్" అని పిలువబడే అపార్ట్‌మెంట్ భవనంలో 120 చ.అ.ల కార్‌పార్కింగ్ ఏరియా, పైన వివరించిన స్థలంలో నిర్మింతమై అసెస్‌మెంట్ నం.1073158969తో, డోర్ నం.76-8-10/1 కలిగిన ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలంతో పాటు ఫ్లాట్ నం.3, దక్షిణం: డక్ట్‌తోకూడిన ఫ్లాట్ నం.5, తూర్పు: ఖాళీస్థలం, పడమర: కారిడార్.

**షెడ్యూల్-II**

**ఇ-వేలం యొక్క వివరములు:షెడ్యూలు-1 ప్రకారం ఆస్తి/ల వివరణ**

**ఇ-వేలం తేది & సమయం: 24.03.2026.**
**సమయం: ఉ.గం. 11.00 గం.ల నుండి మ. 12.00 గం.లకు**
**ప్రతి 5 నిమిషాల అపరిమితి పొడిగింపుతో**

బిడ్ దాఖలు కొరకు తేది & సమయం: 23.03.2026న సా. 4.00 గం.ల లోగా

రిజర్వు ధర: రూ. 41,46,552/- (నలభై ఒక్క లక్షల నలభై ఆరు వేల ఐదువందల యాభై రెండు రూపాయలు మాత్రమే) * సదరు ఫ్లాట్ / ఆస్తి/లు ఈ ధర తగ్గకుండా అమ్మబడును

ధరావత్తు సొమ్ము (ఆర్‌పి లో 10%): రూ. 4,14,655/- (నాలుగు లక్షల పద్నాలుగు వేల ఆరువందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)

బిడ్ పెంపు మొత్తం : రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)

సంప్రదించవలసిన వ్యక్తి వివరములు & మొబైల్ నెం.లు: శ్రీ అయాన్ భట్టాచార్య :మొబైల్: 9811710558
శ్రీ రిజ్వాన్ షేక్ : మొబైల్ నెం: 8143577153

అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధల కొరకు వెబ్‌సైట్ అనగా https://sarfaesi.auctiontiger.net/EPROC/ and www.axisfinance.in లో ఇవ్వబడిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెల్పిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రూల్ యొక్క రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు మరియు తనఖాదారు/లు నకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) మరియు రూల్ 8(6) క్రింద నోటీసుగా కూడా పరిగణించవలెను.

తేది : 04 మార్చి, 2026
ప్రదేశం : ముంబయి

సం/- అధీకృత అధికారి,
యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్


ప్రజాదర్బార్ వినతుల పరిష్కారానికి

# ప్రాధాన్యత ఇవ్వాలి

**10 సూత్రాలు, పీ4 కార్యక్రమాలు పూర్తి లక్ష్య సాధన చేయాలి**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల ఇన్‌చార్జ్‌లతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్**

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే నిర్వహించే ప్రజాదర్బార్ లో అందిన వినతులు నిర్దేశించిన సమయంలోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శుక్రవారం ప్రజాదర్బార్‌లో వినతులు పరిష్కారం, 10 సూత్రా ల అమలు ట, పీ4 కార్యక్రమం, వాట్సాప్ గవర్నెన్స్, అంతర్జాతీయ మహిళా దినోత్సం నిర్వహణ, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ లు నిర్వహించి ప్రజల నుండి పెన్షన్లు, భూ సమస్యలు, సామజిక సమస్యలపై వినతులను స్వీకరిస్తున్నారని, వాటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, నిర్దేశించిన సమయంలోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రతీ దశలోనూ సంబంధిత సిబ్బందితో నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయ సిబ్బంది పరిశీలించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న10 సూత్రాల కార్యక్రమాలను నూరు శాతం లక్ష్యాలను సాధించేలా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలోని ప్రతీ నియోజకవర్గ స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేలా నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా దినోత్స కార్యక్రమంలో నిర్వహించే కార్యక్రమాలపై సంబంధిత ఎమ్మెల్యేతో చర్చించి కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

నియోజకవర్గాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ర్యాంకింగ్ ఇస్తున్న దృష్ట్యా, సిబ్బంది 10 సూత్రాల కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమ లు జరిగి, జిల్లాలోని ప్రతీ నియోజకవర్గం అభివృద్ధిలో ర్యాంకింగ్‌లో ముందువరసలో ఉండేలా నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయ పర్యవేక్షించాలన్నారు. పీ4 కార్యక్రమంలో నూరు శాతం బంగారు కుటుంబాలను మార్గదర్సులతో అనుసంధానం చేయాలన్నారు. వాట్సాప్ గవర్నె న్స్ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించి, ప్రజలు వినియోగించుకునేలా గ్రామ స్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): ప్రమాదాల నివారణే లక్ష్యంగా జంగారెడ్డి గూడెంలో బాణా సంచా నిల్వ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, జంగారెడ్డి గూడెం ఏఎస్పీ సుస్మిత, ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, ఇతర అధికారులు బాణా సంచా నిల్వ కేంద్రాల్లో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు శుక్రవారం నాడు జంగారెడ్డి గూడెం లోని హోల్‌సేల్ టపాకాయల దుకాణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. శ్రీవెంకట సాయి దుర్గా ఏజన్స్ ఫైర్ క్రాకర్స్ యజమానులకు జారీ చేసిన ముఖ్యమైన సూచనలు ఆదే శాలు అగ్ని ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు యజమానులకు ఈ క్రింది భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ప్రతి నిల్వ కేంద్రం వద్ద పని చేసే స్థితిలో ఉన్న ఫైర్ ఎక్స్‌టింగూషర్లు ఇసుక బకెట్లు మరియు తగినంత నీటి నిల్వ ఉండాలని ఆదేశించారు. అనుమతించబడిన పరిమితికి మించి బాణా సంచాను నిల్వ చేయ కూడదని, గడువు ముగిసిన లైసెన్స్‌లను వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని స్పష్టం చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పక్కాగా నిర్వహించాలని సూచించారు. నిల్వ కేంద్రాల్లో విద్యుత్ వైరింగ్ లోపాలు లేకుండా చూసు కోవాలని, షార్ట్ సర్క్యూట్లకు అవకాశం ఇవ్వకూడదని హెచ్చ రించారు. గోడౌన్ల లోపల, పరిసరాల్లో పొగతాగడం పూర్తిగా నిషేధించాలని, ప్రమాదం అని తెలిపే హెచ్చరిక బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు.

అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు సులభంగా బయటకు వచ్చేలా ఎగ్జిట్ పాయింట్లు ఉండాలని, నిల్వ ఉంచిన టపాకాయల బాక్సులను క్రమ పద్ధతిలో అమర్చాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, సదరు దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా నిల్వ చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అక్రమ బాణసంచా నిలవలు గాని తయారీ దారులు యొక్క సమాచారాన్ని డయల్ 112కు గానీ ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 83 2959175 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించిన ఎడల వెంటనే చర్యలు తీసుకుంటామని, సమా చారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీతో పాటు జంగారెడ్డిగూడెం ఇన్ స్పెక్టర్ ఎం.వి సుభాస్, ఎస్ఐ వీర ప్రసాద్ ఉన్నారు.

# చౌదిమెళ్ళలో క్రియాశీలక సభ్యత్వ నమోదు

**కార్యకర్తల సంక్షేమానికి జనసేన ప్రాధాన్యత: రెడ్డి అప్పల నాయుడు**

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): జనసేన పార్టీ 5వ విడత ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏలూరులో విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ తో కలిసి జనసేన నాయకులు, సాధక్ లు, 27 వ డివిజన్ చౌదిమెళ్ళలో నిర్వహించిన సభ్యత్వం నమోదు శిబిరాన్ని శుక్రవారం పరిశీలించారు. సభ్యత్వ నమోదులో ఎదురయ్యే సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే జనసేన నాయకులకు ఉద్యమి సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలు, నమోదు విధానం, భవిష్యత్తులో పార్టీ పరంగా అందించే భద్రతా అంశాలను వివరించారు. కార్యకర్తల క్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పవన్ కళ్యాణ్ ప్రారంభించిన ఈ ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చా రు. 27 వ డివిజన్ చౌదిమెళ్ళలో అధిక సంఖ్యలో ఉద్యమి సభ్యత్వాలు నమోదు అయ్యేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డివిజన్ ఇంచార్జీ బెజవాడ నాగభూషణం కుమార్, ఉద్యమి సాధకాలు, ఉద్యమి సభ్యులు, వీర మహిళలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సన్ సిటీ ఫేజ్ 3కి ఎమ్మెల్యే చంటి భూమి పూజ

ఏలూరు, మార్చి 6 (తెలుగుప్రభ): ఏలూరు కార్పొరేషన్19వ డివిజన్ పరిధి సన్ సిటీ ఫేజ్ 3 వెంచర్‌లో ఎమ్మెల్యే బడేటి చంటి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ.. నగర ప్రజల సౌకర్యార్థం రియల్ ఎస్టేట్ రంగం దినదినాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో... ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్ సిటీ , సన్ సిటీ 2 దిగ్విజయంగా పూర్తి చేసుకుని అధునాతన టెక్నాలజీని ఉపయోగించి ప్రజల మన్ననలను పొంది, ఓపెన్ ప్లాట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ సన్ సిటీ 3లో కూడా హై క్వాలిటీతో నిర్మిస్తున్నందుకు వెంచర్ యజమాని ఆకుల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే చంటి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో మరిన్ని వెంచర్‌లు నిర్మించాలని ఎంఎల్‌ఏ చంటి అన్నారు.


**రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** RELIGARE HOME LOANS
నమోదిత కార్యాలయం:మొదటి అంతస్తు, ఆఫీస్ నెం.101, 2ఇ/23, గ్రూండేవాలన్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ-110055
కార్పొరేట్ కార్యాలయం: 8వ అంతస్తు, మాక్స్ హౌస్ బ్లాక్ ఎ, దా. జా మార్గ్, ఒఖ్లా ఫేజ్ 3, ఒఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-110020.
CIN No: U74899DL1993PLC054259 వెబ్‌సైట్: www.religarehomeloans.com

**స్వాధీనత ప్రకటన** (అనుబంధం IV) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద నమోదైన హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన మెస్సర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల